క్లుప్తంగా

50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పాల్వంచ: ఈ ఏడాది జరగనున్న జనాభా లెక్కల్లో బీసీల జనాభాను లెక్కించి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని బహుజన ఐక్యవేదిక కన్వీనర్ బరగడి దేవదానం అన్నారు. మంగళవారం స్థానిక దమ్మపేట సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. బీసీలకు 1996లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని, ఈసారి 50శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. తద్వారా అంబేడ్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, 46 ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు సాధించే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో శ్రీపాద సత్యనారాయణ, సీహెచ్.ముసలయ్య, ఎస్‌కె.నబీసాహెబ్, కె.ఆంజనేయులు, ఎండీ.మంజూరు ఆలీఖాన్ ఎండీ.ముర్తుజా, ఎస్.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

టేకులపల్లి: కొత్తగూడేనికి చెందిన తెలంగాణ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో వితరణ కార్యక్రమం నిర్వహించారు. చింతోనిచెలక పంచాయతీ నాగారం జోగు, గంగారం పంచాయతీ సిద్ధారంలో 50మంది గొత్తికోయలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లు నాగేశ్వరరావు, సురేష్‌కుమార్, ధర్మారావు, రాజేంద్రప్రసాద్, శివరామకృష్ణ, శ్రీనివాస్‌రావు, సర్పంచ్ వీసం సీలమయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

టేకులపల్లి: ఈనెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా కిషోర్‌సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రమోషన్లు, బదిలీలు కల్పించాలని, 2023 జూలై నుంచి రావాల్సిన పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని తదితర పలు డిమాండ్లతో మహాసభ జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మి, మండల అధ్యక్ష, కార్యదర్శులు మంగతాయి, నర్సింహారావు, ఉపాధ్యక్షులు జానకి, మాన్‌సింగ్, రాంజి, నాగు, వీరన్న, తిరుపతి, రామచందర్,బాలు, చందర్, లక్ష్మా, జ్యోతి, చెల్లెమ్మ, ఉషాకిరణ్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పొంగులేటి పరామర్శ



నర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జూలూరుపాడు: గుండెపుడి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ గాదె నిర్మల, కృష్ణయ్య దంపతుల కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. వైస్ ఎంపీ నిర్మల అత్తగారు గాదె నర్సమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వనేని పుల్లారావు, కల్యాణపు నరేష్, జవ్వాజి వీరరాఘవులు, దుద్దుకూరి నరసింహారావు ఉన్నారు.

రైల్వేస్టేషన్ పేరు మార్చండి

సుజాతనగర్: ఆదివాసీ గ్రామం కోయగూడెంపై ఉన్నతాధికారులు, రైల్వే అధికారులు వివక్ష చూపుతున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) జిల్లా అధ్యక్షుడు వజ్జా సురేష్ అన్నారు. కోయగూడెం గ్రామంలో నిర్మించిన రైల్వే స్టేషన్‌కు సర్వారం పేరును తొలగించి కోయగూడెం రైల్వే స్టేషన్‌గా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. సుజాతనగర్ తహసీల్ ఎదుట మంగళవారం గ్రామ ప్రజలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వరకు నిర్మించిన రైల్వే లైన్, నూతన రైల్వే స్టేషన్‌ను కోయగూడెం ఆదివాసీల భూముల్లో నిర్మించారని, అంతే కాకుండా ఆ గ్రామ ప్రజలు ఇల్లులు కూడా కోల్పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్రామసభ తీర్మానం లేకుండా ఏ విధంగా నిర్ణయించారని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు స్పందించి పేరు మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూతి రామకృష్ణ, బండ శ్రీను, కంగల రామకోటి, ఈసం పెద్ద రాములు, కంగల అప్పారావు, సోలం బక్కయ్య, వజ్జా వీరభద్రం, వజ్జా శ్రీను, కంగాల లక్ష్మణ్, వజ్జా పూర్ణచందర్, కంగాల పృథ్వీ, కంగల కృష్ణమోహన్, గుమ్మడి విజయ్, కంగల నవీన్, కమల సందీప్, కంగల జగదీష్, కంగాల జాను, వాడే సాగర్, వాడే నవీన్, ఈసం చరణ్, బండా కార్తీక్, సోలం సాగర్, బండ రవి తదితరులు పాల్గొన్నారు.

బీళ్లుగా 500 ఎకరాల ఆయకట్టు

- మూలన పడిన పాయకారి యానంబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
- మరమ్మతులు చేయాలంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



శిథిలావస్థలో పాయకారి యానంబైల్ ఎత్తిపోతల పథకం

పాల్వంచరూరల్: సాగునీటి సౌకర్యం లేని భూములకు నీటి వసతి కల్పించాలనే లక్ష్యంతో నిర్మించిన పాయకారి యానంబైల్ ఎత్తిపోతల పథకం నేడు నిరుపయోగంగా మారింది. ఐదేళ్ల క్రితం అప్పటి ఐడీసీ అధికారులు రూ.లక్షలు ఖర్చు చేసి మరమ్మతులు చేయించినా ప్రయోజనం లేకుండా పోయింది. పాయకారి యానంబైల్ గ్రామపంచాయతీ రాజాపురం కిన్నెరసాని వాగు ఒడ్డున 2006లో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.75లక్షల వ్యయంతో పాయకారి యానంబైల్ ఎత్తి పోతల పథకాన్ని నిర్మించారు.

దీనికింద కోడిపుంజులవాగు, పునుకుల, పుల్లాయిగూడెం, రాజాపురం గ్రామాల పరిధిలో 500 ఎకరాలకు ఆయకట్టు ఉంది. ఐదేళ్ల క్రితం ఈ పథకం విద్యుత్ మోటార్లు మరమ్మతులకు చేరుకోవడంతో మర్మతులు చేసినా ఉపయోగంలోకి రాలేదు. ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం మరమ్మతుల కోసం రూ.3.50 లక్షలు మంజూరు చేసింది. మూడు విద్యుత్ మోటార్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగు చేశారు. ఒక సంవత్సరం బాగానే నడిచిన ఉంది. తర్వాత మళ్లీ విద్యుత్ మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. ఆలయకట్టు అభివృద్ధి కమిటీ పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పట్టించకోకపోవడంతో ఎత్తిపోతల పథకం ఉత్తిపోతలుగానే మిగిలిపోయింది. పుల్లాయిగూడెం నుంచి కోడిపుంజులవాగు వరకు సుమారు నాలుగు, ఐదు కిలోమీటర్ల దూరం పైపులైన్ ఉండేది. ఈ పైపులను కూడా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.



తుప్పు పట్టిన సెక్షన్ పైపులు

భూములు బీళ్లుగా మారాయి



పాయకారి యానంబైల్ లిఫ్ట్ పనిచేయకపోవడంతో పంటపోలాలు నేడు బీళ్లుగా మారాయి. గతంలో లిఫ్ట్ ద్వారా పంటలకు నీటి సరఫరా జరిగేది. రైతులు రెండు పంటలు పండించేవారు. ఐదు సంవత్సరాలుగా లిఫ్ట్ నడవడం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

– సక్రుసాధు, కోడిపుంజుల వాగు, సర్పంచ్

మరమ్మతులు చేయించాలి



లిఫ్ట్ కింద 500 ఎకరాలకు సాగునీరు అందేది. ప్రస్తుతం మరమ్మతులకు గురై పంటలకు సాగునీటి సరఫరా జరగడం లేదు. దీంతో రైతులు రెండు పంటలు పండే భూములను కూడా సాగు చేయడం లేదు. పంటభూములు బీళ్లుగా మారాయి. లిఫ్ట్‌కు మరమ్మతులు నిర్వహించాలి.

– గుగులోతు సోనీ, రైతు

ప్రతిపాదనలు పంపించాం



లిఫ్ట్ మరమ్మతుల కోసం రూ.2.42 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరు కాగానే మరమ్మతులు చేయిస్తాం. గతంలో 60 హెచ్‌పీ మోటార్లు ఉండేవి. ఇప్పుడు రెండు 80 హెచ్‌పీ మోటార్లను ఏర్పాటు చేస్తాం. పైపులైన్‌ను కూడా సరిచేయిస్తాం

– బి.అర్జున్, జలవనరులశాఖ ఈఈ

సీఎం పర్యటనను జయప్రదం చేయండి

కొత్తగూడెంఅర్బన్: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 12న కొత్తగూడెంలోని నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన సముదాయ ప్రారంభోత్సవ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయడానికి కౌన్సిల్ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

పాల్వంచ: ఈనెల 12వ తేదీన సీఎం కేసీఆర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రారంభోత్సవాలకు విచ్చేస్తుండటం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వాగతం పలకాలన్నారు. కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచ: మోటార్ సైకిల్ ర్యాలీలో నాయకులు

పాల్వంచరూరల్: పాల్వంచలోని నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు రేపు పాల్వంచ పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావ కు ఘనస్వాగతం పలికేందుకు మండల ప్రజాప్రతినిధిలు, అధికారులు, మహిళలు, ప్రజలు తరలిరావాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వనమా కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాలను మంజూరు చేయించారని వాటి ప్రారంభించేందుకు వస్తున్న సీఎంకు ఘనస్వాగతం పలకాలన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకులపల్లి: ఈనెల 11న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఇఫ్టూ అనుబంధ కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ ... కస్తూర్బాలు స్థాపించి 18 సంవత్సరాలు అవుతున్నా నేటికి ఒక్కరినీ కూడా పర్మనెంట్ చేయలేదని, పలుమార్లు మంత్రులు, కమిషనర్లకు వినతిపత్రాలు ఇచ్చినా పురోగతి లేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో రేయింబవళ్లు కష్టపడుతూ పనులు చేస్తున్నా.. వారిని ప్రభుత్వం గుర్తించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలోని 475 కేజీబీవీల్లో వర్కర్లు, టీచర్లు పర్మనెంట్‌లో లేరన్నారు. నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ టేకులపల్లి ఏరియా కార్యదర్శి రాయండ్ల కోటిలింగం, ఇస్లావత్ సునీత, మంగమ్మ, సునీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి



జూలూరుపాడు: మాట్లాడుతున్న డాక్టర్ రాకేష్ కుమార్

సుజాతనగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై మండల స్థాయి అధికారులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు. కంటి వెలుగు శిబిరాల వద్ద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి బానోత్ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై మంగళవారం స్థానిక తహసీల్‌లో తహసీల్దార్ లూథర్ విల్సన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జూలూరుపాడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సహకరించాలన్నారు. గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 18న అనంతారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీఓ డి.రామారావు, నాయబ్ తహసీల్దార్ డి.కిషోర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, గిర్దావర్ తిరుపతిరావు, జూలూరుపాడు సర్పంచ్ గుండెపిన్ని విజయ పాల్గొన్నారు.

టేకులపల్లి: ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటి వెలుగు కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో సర్పంచ్ మాళోతు రాజేందర్ నాయక్, కార్యదర్శి బాలకృష్ణ, ఆర్ఐ రత్తయ్య, సీహెచ్ఓ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: ఈనెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాన్ని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రామ సర్పంచ్ బండి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆవిష్కరించారు.

సీఎం పర్యటనకు ముస్తాబు



అంబేడ్కర్ సెంటర్‌లో గులాబీ తోరణాలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా కొత్తగూడెం పట్టణం ముస్తాబయింది. పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద, ఇంకా పలుచోట్ల కూడళ్లలో గులాబీ తోరణాలు కట్టారు. అదేవిధంగా ప్రధాన రహదారి పక్కన, డివైడర్లకు రంగులు వేసి అందంగా తీర్చి దిద్దారు. పారిశుధ్యం పనులు ముమ్మరం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

పాల్వంచ: మున్సిపాలిటీలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళశారం పార్టీ కార్యకర్తలతో కలిసి కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వనమా సొంత పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తడం విచారకరమన్నారు. రానున్న వేసవిలో వీరి కష్టాలు మరింతగా ఉంటాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేదంటే ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, మల్లికా పాల్గొన్నారు.

మహిళల రక్షణకు కఠిన చట్టాలు తేవాలి

ఇల్లెందురూరల్: మహిళల రక్షణకు కఠిన చట్టాలు చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటైన సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, మానసిక, శారీరక చిత్రహింసలు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ స్వేచ్ఛపై డిగ్రీ స్థాయి విద్యార్థినులతో మహాసభలు నిర్వహించి వారిలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు పీఓడబ్ల్యూ నిర్వహిస్తుందన్నారు.

ఆర్థిక బలోపేతమే లక్ష్యం

ఇల్లెందురూరల్: పొదుపు సంఘాల పరిధిలోని మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతమే లక్ష్యంగా మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను నెలకొల్పడం జరిగిందని అదనపు డీఆర్‌డీఓ నీలయ్య అన్నారు. కొమరారం రైతువేదికలో మిర్చి రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మాట్లాడుతూ.. మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దీనికోసం ప్లాంట్ లిపిడ్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో కొమరారం సర్పంచ్ నాళి కృష్ణవేణి, సూర్నపాక విజయ, కార్యదర్శి శివప్రవంతి, సునందీస్, దుర్గారావు, శ్రీనివాస్, సీసీలు కొమ్మాలు, రామ్మూర్తి, సీఈఓ ప్రగతి, అకౌంటెంట్ నందకుమారి పాల్గొన్నారు.

ఎన్నికలు లేకపోవడం రాజ్యాంగ విరుద్ధం

పాల్వంచ: పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ యువతరం పార్టీ, క్లీన్ అండ్ గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం పక్కన మంగళవారం 48 గంటల దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బాడిశ భిక్షం ప్రారంభించారు. యువతరం పార్టీ అధ్యక్షుడు పాత్రు ప్రవీణ్, క్లీన్ అండ్ గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ.. పాల్వంచకు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందని, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. ఎన్నికలు లేకపోవడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పాలకులు తమ స్వలాభం కోసం ఎన్నికలపై దృష్టి పెట్టడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్.సత్యనారాయణ, ఆంజనేయులు, ఉదయ్, హరి, గద్దల రమేష్, సునీల్, జి.బాబు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, బుడగం నాగేశ్వరరావు, చందర్, దాసరి శివ రామకృష్ణ, అఫ్జల్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షలు చేపట్టిన నాయకులు

ప్రతినెలా ఇల్లెందులో జాబ్‌మేళా



మాట్లాడుతున్న హరిసింగ్ నాయక్

ఇల్లెందు: ఇల్లెందు ఏరియా నేటికీ పలు రంగాల్లో వెనుకబడి ఉంది. నిరుద్యోగులు నైపుణ్యం ప్రదర్శించుకునేలా తగు శిక్షణ అందించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు హరిసింగ్ నాయక్ అన్నారు. మంగళవారం జేకే ఏరియాలోని హరిప్రియ ఫౌండేషన్ కార్యాలయంలో నిరుద్యోగులకు జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. మాట్లాడుతూ.. గ్రామాలలో ఇంటింటికి మోటార్ బైక్‌లు ఉంటాయి కానీ మెకానిక్‌లు ఉండరు. రైతులకు వ్యవసాయ మోటార్లు ఉంటాయి కానీ రిపేరుకు వస్తే మెకానిక్‌లు ఉండరు. ప్రతి వ్యక్తి ఇల్లు కట్టుకుంటాడు కానీ ప్లంబింగ్ చేసే వ్యక్తిలు పల్లెలో ఉండరు. సెంట్రింగ్ అవసరం అవుతుంది. కానీ బీహార్, ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు రావాల్సి ఉంటుంది. అందుకే ఇక్కడే ఏదో ఒక రంగంలో శిక్షణ ఇస్తే ఇక్కడి నిరుద్యోగులకు ఉపయోగం ఉంటుందని భావించి ఇల్లెందులోనే శిక్షణలకు అవకాశం కల్పిస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు హరిసింగ్ నాయక్ తెలిపారు. పల్లెల్లో నిరుద్యోగ యువత ఉన్నా వారికి ఏదైనా రంగంలో నైపుణ్యం పెరిగేలా శిక్షణ ఇచ్చే సంస్థలు లేకపోవటం వల్ల నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలో స్కిల్ డెవలప్‌మెంట్ భవనం అందుబాటులోకి వస్తుందని ఇక్కడే నిరుద్యోలకు పలు ట్రేడ్‌లలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గాలను అందిపుచ్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశామని, స్థానికంగా లభించే ఉద్యోగాలతో పాటు హైదరాబాద్ లాంటి చోట్ల లభించే ఉద్యోగాలలో కూడా చేరి తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు సిలివేరు సత్యనారాయణ, యుగంధర్, సీఐ రాజు, పరుచూరి వెంకటేశ్వర్లు, కటకం పద్మావతి, కడకంచి పద్మ, జేకే శ్రీనివాస్, గిన్నారపు రజిత, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, గిన్నారపు మహేందర్, రాజేష్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బకాయిలు ఇప్పించండి

కొత్తగూడెంఅర్బన్: ఈనెల 12న సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి రావలసిన రూ.25 వేల కోట్ల బకాయిలు ఇప్పించాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవనాయక్ అన్నారు. మంగళవారం హెడ్డాఫీసు ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 11వ వేతన ఒప్పందంలో కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో బీఎంఎస్ సాధించిన ఘనవిజయం గురించి మాట్లాడారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను కార్మికులకు వివరించారు. బొగ్గు బ్లాకుల వేలంపాట ప్రైవేటీకరణ పేరుతో దుష్ప్రచారం చేస్తూ కార్మికులను మోసం చేస్తున్న టీబీజీకేఎస్ తీరును ఎండగట్టారు. ఎన్నికల సందర్భంగా 2017లో ఇచ్చిన హామీలు సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ గేట్ మీటింగ్‌లో జేవీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ రవి, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, యూనియన్ కార్యవర్గ సభ్యులు సంఘం చందర్, ఏరియా ఉపాధ్యక్షుడు రవి, వినయ్, శ్రావణ్, ప్రవీణ్, అల్లి ప్రకాశ్, సింగారి శ్రీనివాస్, నర్సన్న, ఉదయ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పించండి

జూలూరుపాడు: స్థానిక సబ్ మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పించాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. మాట్లాడుతూ.. మండలంలోని రైతులు అత్యధిక విస్తీర్ణంలో పత్తి సాగు చేస్తున్నట్లు చెప్పారు. జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డు నుంచి పలు రాష్ట్రాలకు పత్తి ఎగుమతి జరుగుతుందని, సెస్ రూపంలో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్‌కు కోట్లాది రూపాయాలు వస్తుందన్నారు. స్థానిక సబ్ మార్కెట్‌కు సెస్ రూపంలో ఆదాయం వస్తున్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రైవేట్ స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేయడంతో సౌకర్యాలు లేక రైతులు, హమాలీలు ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు. మార్కెట్ కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో అధికారులు శాశ్వత మార్కెట్‌ను నిర్మించి, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వై.గోపాల్‌రావు, వల్లోజి రమేష్, రాయల సిద్ధు, కల్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్కే ఉమర్

సీతాకుమారికి సేవా పురస్కారం



అవార్డు అందుకుంటున్న సీతాకుమారి

జూలూరుపాడు: దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొడెం సీతాకుమారి సేవలకు గాను జాతీయ విశిష్ట సేవా పురస్కారం వరించింది. ఆదివారం నల్గొండ జిల్లా చిట్యాల శివనిగూడెం రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో పుడమి సాహితీ వేదిక 4వ వార్షికోత్సవం సందర్భంగా పలు రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి జాతీయ విశిష్ట సేవా పురస్కారాలను పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి అందజేశారు. సీతాకుమారి సేవలను గుర్తించి ఆమెకు జాతీయ విశిష్ట సేవా పురస్కారం కింద ప్రశంసా పత్రం, మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకున్న వారిలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జూలూరుపాడు మండల అధ్యక్షురాలు కుదురుపాక నిర్మల కూడా ఉన్నారు. ఈ విషయాన్ని మంగళవారం సీతాకుమారి, నిర్మల స్థానిక విలేకరులకు తెలిపారు. మాట్లాడుతూ.. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. ఏ క్షణమైనా నీటిలో పడిపోయేలా ఉంది. కిన్నెరసాని గ్రామపంచాయతీలోని రాజాపురం వద్ద కిన్నెరసాని వాగు ఒడ్డున విద్యుత్ స్తంభం చేపల చెరువు నీటిలోకి ఒరిగింది. రైతులు పలుమార్లు సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. స్తంభం గాలివాహనలకు నీటిలో పడిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనాఅధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

– పాల్వంచరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : రవీందర్, ఏఈ
సెల్ నంబర్ : 9440811564



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

బి. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 80742 70476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎస్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లెందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎ.దుర్గాప్రసాద్ - 79979 58226 | టోల్ ఫ్రీ నెం.: 1800 270 1003

సాక్షి – పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమన శుభాకాంక్షలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416